# అభివృద్ధి పదంలో వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్





**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** మంగళవారం రోజున ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జమ్మికుంట యొక్క 84వ సాధారణ సర్వసభ సమావేశము అధ్యక్షులు పొనగంటి సంపత్ అధ్యక్షతన సీడ్ ప్లాంట్ యందు సమావేశం నిర్వహించారు అధ్యక్షులు పొనగంటి సంపత్ మాట్లాడుతూ సంఘం ఈరోజు అభివృద్ధి బాటలో ఉంది అంటే దానికి కారణం సంఘ సభ్యులు మరియు రైతులు తీసుకున్న అప్పులను సకాలంలో చెల్లించిన వారికి ప్రభుత్వం నుండి 3% వడ్డీ రాయితీ వర్తించును ఇట్టి అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు మామిడి తిరుపతి రెడ్డి మురుపాయల తిరుపతిరావు పోల్సాని లింగ రావు మద్రిపల్లి రాజయ్య మరియు సంఘం సభ్యులు సీఈవో వి రవీందర్ సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధనను ప్రతిబింభిస్తుంది

### ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్

**సామాన్యుడి అస్త్రం మణుగూరు, :** సింగరేణి కాలరీస్ అధ్వర్యంలో పీవీ కాలనీ, భద్రాద్రి స్టేడియం నందు సద్దుల బతుకమ్మ ఆట పాట ఎంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మహిళమణుల భక్తి భావాలకు సృజనాత్మతకు బతుకమ్మ వేడుక ఒక గొప్ప నిదర్శనం. తన కుటుంబమే కాక లోకమంతా సుఖశాంతులతో వర్ధిల్లలని మహిళా లోకం కోరుకునే ఈ ఉత్సవం ఎంతో పవిత్రమైనది ,విశిష్టమైనది. ఈ వేడుక విశిష్టతను దృష్టిలో ఉంచుకొని పివి కాలనీ లో భద్రాద్రి స్టేడియం నందు మహిళల బతుకమ్మ ఆట పాటలకు ఎంతో సౌలభ్యం ఉండేలా సౌకర్యాలు తగిన ఏర్పాట్లు చేయడమైనది. ప్రకృతి ఆరాధనను ప్రతిబింబించేలా జరిగిన ఈ వేడుకల్లో ఎంతో అందంగా, కళాత్మకంగా పేర్చబడిన బతుకమ్మలను ఏరియా సేవ అధ్యక్షురాలు దుర్గం సునీత రామచందర్ ఆధ్వర్యంలో ఇల్లందు లేడీస్ క్లబ్ మహిళా సభ్యులు న్యాయ నిర్ణేతగా వ్యవహరించి బతుకమ్మ పోటీల విజేతలను ఎంపిక చేసినందుకు గాను వారికి ప్రత్యేక ధన్యవాదాలు. కమిటీ చేసిన నిర్ణయం మేరకె విజేతలకు బహుమతి ప్రధానం చెయ్యబడింది. ఈ సందర్భంగా మహిలందరికి ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంబరాల ప్రారంభానికి విశిష్ట అతిధిగా విచ్చేసిన మహిళలను ఉద్దేశించి ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సునీత రామచందర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా కేవలం మహిళలు మాత్రమే ఎంతో భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహలతో రంగురంగుల పూలను పేర్చుకోని జరుపుకునే బతుకమ్మ సంబరాలు కేవలం మహిళలకే సొంతం. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిభింభించే ఈ బతుకమ్మ దుర్గాదేవిగా పూజలు అందుకొని మహిళలందరు పసుపు కుంకుమలతో, పిల్లాపాపలతో సుఖసంతోషలతో వుండెలా దీవించాలని ఆకాంక్షించారు. ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో ఉల్లాసంగా జరిగిన బతుకమ్మ ఆటపాటలో ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు కన్సోలేషన్ బహుమతులు గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిధి జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్, విశిష్ట అతిధి సేవ అధ్యక్షురాలు దుర్గం సునీత రామచందర్ మరియు ఇతర గౌరవ అతిధులచే బహుమతులు అందజేయటం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం బి. శ్రీనివాస చారి, ఏఎస్ఓ వెంకట రామారావు, ఏజి ఎం (ఐఈడి) సిహెచ్.రాంబాబు, డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్, గుర్తింపు సంఘం నాయకులు వై.రాంగోపాల్, సిఎంఓఏఐ జనరల్ సెక్రటరీ మధన్ నాయక్, ప్రాతినిధ్య సంఘం నాయకులు వి.కృష్ణం రాజు, డిజిఎం(సివిల్) జి.శివ ప్రసాద్, డాక్టర్ శేషగిరి, క్వాలిటీ విభాగం హెచ్ఓడి ఎస్. నాగ రమేశ్, ఎస్ఈ(ఈఎం) శోభన్ బాబు, ఇతర ఉన్నత అధికారులు, ఇల్లందు లేడీస్ క్లబ్ మహిళా సభ్యులు, సంక్షేమ అధికారులు సింగు శ్రీనివాస్ రావు, వి.రామేశ్వర రావు, డి.నరేశ్, ఏరియా సెక్యూరిటి అధికారి కే.శ్రీనివాస్, స్పోర్ట్స్ అసిస్టెంట్ సుపర్వైసర్ జాన్ వెస్లీ, సేవ కార్యదర్శి షాకిర, ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమమే నా ధ్యేయం

**దొంగల్ని నమ్మి మోసపోవద్దు**
**అభివృద్ధినే నమ్మండి**
**జడ్పీటీసీ ఇండిపెండెంట్ అభ్యర్థి పాల్వంచ దుర్గ**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు,:** పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతానని, మండలంలో నెలకొన్న ప్రతి సమస్యను తీర్చుతానని మణుగూరు స్వతంత్ర జడ్పీటీసీ సభ్యురాలు పాల్వంచ దుర్గ అన్నారు. మంగళవారం ఆమె మణుగూరు మండలం పగిడేరు గ్రామపంచాయతీ విప్పలగుంపు గ్రామంలో పర్యటించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ, పనికిమాలిన దొంగ నాయకులు ఎందరో వస్తూ ఉంటారని, వారు కేవలం అక్రమ ఆస్తులు సంపాదించడమే ధ్యేయంగా పనిచేస్తారని, ప్రజల సమస్యలు తీర్చడం కోసం వారు ఎటువంటి సహాయ సహకారాలు అందించరని, కాబట్టి సమ సమాజం కోసం పాటుపడే తనలాంటి మహిళను ఆదరించి ఎన్నికల్లో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. బిటిపిఎస్, సీస్సార్ నిధులు, సింగరేణి సీస్సార్ నిధులు గత బీఆర్ఎస్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దోచుకుని తిన్నారని, బిటిపిఎస్ పరిసర ప్రాంతాల ప్రజల కోసం ఎటువంటి ఖర్చు చేయలేదని ఆమె ఆరోపణలు గుప్పించారు. రానున్న రోజుల్లో సింగరేణి కార్మికులకు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు బిటిపిఎస్ నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలన్నా, మణుగూరు మండలంలో గ్రామ గ్రామంలో అభివృద్ధి జరగాలన్న, ప్రశ్నించే తత్వం కలిగిన తనలాంటి మహిళలను గెలిపించాలని ఆమె కోరారు. విప్పల గుంపు ఆదివాసి గ్రామానికి రోడ్లు వేయిస్తానని, మణుగూరు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి గడపగడపకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఉద్యోగులు మేధావులు ప్రజలు సంఘాల నాయకులు ఆలోచించండి.

# శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో బతుకమ్మ సంబరాలు

**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్ల గడ్డ కాలనీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కాలనీలోని మహిళలు ఒక్కొక్కరు ప్రత్యేకంగా వివిధ రకాల బతుకమ్మలను అలంకరించి దేవాలయం ప్రాంగణానికి తీసుకొచ్చారు. అనంతరం అందరూ కలిసి బతుకమ్మ చుట్టూ పాటలు పాడుతూ, సంతోషంగా ఆడిపాడారు వేడుకల అనంతరం మహిళలు పరస్పరం పసుపు బొట్లు పెట్టుకుని, తమ తో తెచ్చిన ప్రసాదాన్ని అక్కడికొచ్చిన వారందరికీ పంచారు. ఈ సందర్భంగా రామీని అనురాధ తీసుకొచ్చిన బతుకమ్మ ప్రత్యేకంగా అందరి దృష్టిని ఆకర్షించింది. గుడికి వచ్చిన భక్తులకి అయ్యగారు సాంబమూర్తి శర్మ శ్రీ దుర్గా మాత అమ్మవారి నైవేద్యాన్ని భక్తులకు ప్రసాదంగా ఇవ్వడం జరిగింది. మా శెట్టి ఉమా, రాణి, జ్యోతి, మాధవి, రామిని అనురాధ, భాగ్య, ప్రమీల, కొత్త జ్యోతి, మేఘమాల, పెద్ది అమ్మాయి, రమ్య, శ్రీవల్లి మహిళా భక్తులు పాల్గొన్నారు.



## యువ శక్తి యూత్ ఆధ్వర్యంలో దుర్గమాత వద్ద ప్రత్యేక పూజలు



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో కొత్తపల్లిలో యువశక్తి యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు చేసి మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు బొద్దుల అరుణ రవీందర్ .ఎలగందుల శ్రీహరి స్వరూప .పిట్టల శ్వేత. రమేష్. దేశిని రాధా సదానందం. భవాని భక్తులు మద్రి మల్లికార్జున్ ఉడుత వెంకటేష్ అఖిల్ ఖలీల్ సునీల్ యువశక్తి యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దసరా సంబరాల వేడుకలలో స్టాల్స్ కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

### డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** దసరా సంబరాలు -2025 ను పురస్కరించుకొని పి.వి కాలనీ, భద్రాద్రి స్టేడియం నందు సింగరేణి ఆధ్వర్యంలో అక్టోబర్ 2న నిర్వహించబడనున్న దసరా సంబరాల వేడుకల సందర్భంగా ఈ వేడుకల ప్రాంగణంలో తిను బండారాల స్టాల్స్ పెట్టుకొనుటకు ఆసక్తి గల ప్రముఖ వ్యాపార సంస్థల వారు వారి అవుట్ లెట్స్ ను విక్రయానికి పెట్టుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయడమైనది. కావున, మణుగూరు ఏరియాలోని ఆసక్తిగల వ్యాపారస్తులు, తినుబండారాలు మరియు వివిధ రకాల స్టాల్స్ ను కంపెనీ నిబంధనలకు అనుగుణంగా పెట్టుకొనుటకు ఈ నెల 1వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను జిఎం కార్యలయం లోని పర్సనల్ డిపార్ట్మెంట్ నందు అందజేసి, తమ పేర్లను నమోదు చేసుకోవలసినదిగా డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ తెలియజేశారు. స్టాల్స్ పెట్టుకొనుటకు ఆసక్తిగల అభ్యర్థులు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9951210143.

## ఏన్కూరు ప్రెస్ క్లబ్ ఎన్నిక

### అధ్యక్షుడిగా ధీరావత్ సందీప్ నాయక్



**సామాన్యుడి అస్త్రం వైరా :** ఏన్కూరులో మంగళవారం ఏన్కూరు ప్రెస్ క్లబ్ ఎన్నిక నిర్వహించారు. దీనిలో భాగంగా ఏకగ్రీవంగా ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడిగా ధీరావత్ సందీప్ కుమార్ నాయక్, గౌరవ సలహాదారులుగా జజ్జురి కృష్ణమాచారి, బాలబత్తుల శివకుమార్, కంభంపాటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా గుగులోత్ భావుసింగ్ , మైనపు గోపాల్ రావు, ప్రధాన కార్యదర్శిగా బానోతు గోపికృష్ణ, ఎలుగోటి అశోక్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా బానోతు రమేష్, కోశాధికారులుగా భూక్యా వినోద్, ఇస్లావత్ నరసింహారావు, ప్రచార కార్యదర్శిగా ముదిగొండ ఠాగూర్, ప్రెస్ క్లబ్ ఇన్చార్జిగా ఎస్కే పాషా సభ్యులు మోడేపల్లి గోపికృష్ణ చారి, చంద్రశేఖర్ , రాము ని నియమించారు.

## అకాల వర్షం - అపార నష్టం

### పెట్టుబడులు తీరవని రైతులు ఆవేదన



**సామాన్యుడి అస్త్రం వైరా :** ఏనుకూరు మండలంలోని రేపల్లెవాడ గ్రామంలో ఇటీవల కురిసిన అతిభారీ వర్షాలకు పంట పొలాలు వాగులను తలపించేలా మారాయి. ఎన్నో ఆశలతో పంటలను వేసిన రైతులకు ఈ భారీ వర్షం కన్నీరె మిగిల్చింది. చేతికి వచ్చిన పంట నీటమునిగి పోవడంతో రైతులకు అపార నష్టం కలిగింది. అటువంటి రైతులను ప్రభుత్వం గుర్తించి నష్ట పరిహారం ఇప్పించాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

## శరన్నవరాత్రుల సందర్భంగా మహా అన్నదానం



**సామాన్యుడి అస్త్రం వైరాక్ :** ఏన్కూర్ లోని కోదండ రామాలయం, దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు అయిన మంగళవారం అమ్మవారు దుర్గామాత గా దర్శనమిచ్చారు. దుర్గాదేవి అలంకరణతో అమ్మవారిని అర్చకులు శాస్త్రోక్తంగా అభిషేకాలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఏన్కూర్ ఎస్సై ఎన్ సంధ్య దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో 18వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన మహా అన్నదానం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రైని డిప్యూటీ కలెక్టర్ గా తౌటం రోహిత్ నేత





**గ్రూపు 1 ఉద్యోగాల బర్తిలో రాష్ట్రంలో 13వ ర్యాంకు సాధించిన కమలాపూర్ యువకుడు**

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రం పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన తౌటం రోహిత్ నేత డిప్యూటీ కలెక్టర్ గా ఎన్నిక కాబడి ట్రైనింగ్ నిమిత్తం హనుమకొండ జిల్లా కు పోస్టింగ్ ఇవ్వగా కలెక్టర్ స్నేహ శబరిష్ వద్ద రిపోర్టు చేసినారు.... కమలాపూర్ కు చెందిన తౌటం రోహిత్ నేత తండ్రి తౌటం సురేందర్ పోలీస్ డిపార్ట్మెంట్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తుండగా, తల్లి రాధిక గృహిణిగా ఉన్నారు. ఏకైక సోదరి సౌమ్య ఉన్నత విద్యాభ్యాసం కోసం యూఎస్ఏ కి వెళ్ళింది. తౌటం రోహిత్ నేత స్కూల్ విద్యాభ్యాసం అంతా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో జరగగా, ఇంటర్మీడియట్ బీటెక్ హైదరాబాదులో చదుకున్నాడు చిన్నప్పటినుండి విద్యాభ్యాసంలో అత్యంత ప్రతిభ కనబరిచిన రోహిత్ నేత తన బిటెక్ పూర్తికాగానే ఒక సంవత్సరం పాటు సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేసి పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో జాబు వదిలి రెండు సంవత్సరాలు సివిల్స్ మరియు గ్రూప్ వన్ కోసం కఠోర శ్రమ చేసి డిప్యూటీ కలెక్టర్ గా ఉద్యోగం సాధించాడు. ఈ సందర్భంగా రోహిత్ నేత మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడాను జాబు వదిలేసిన నన్ను నిత్యం ప్రోత్సహిస్తూ నా ఉన్నత స్థితికి నా తల్లిదండ్రు లేనని కొనియాడినారు. "మధ్య తరగతి కుటుంబంలో పెరిగిన నేను, బలహీన వర్గాల కష్టాలు ప్రత్యక్షంగా చూసిన వాడిని. అందుకే పేదల అభ్యున్నతి కోసం పనిచేయడం నా ఏకైక లక్ష్యం. ఈ బాధ్యతను ఒక అవకాశం మాత్రమే కాకుండా పవిత్రమైన ధర్మంగా భావిస్తున్నాను" అని రోహిత్ అన్నారు. అలాగే, తన పరిపాలనా విధానంలో పారదర్శకత, ప్రజా సమస్యలకు సమయానుకూల పరిష్కారం, గ్రామీణాభివృద్ధి, యువత శక్తి సద్వినియోగం, మహిళా శక్తీకరణకు ప్రాధాన్యం ఇస్తానని తెలిపినారు

# వస్తున్నది సర్పంచ్ ఎలక్షన్స్

**జరుగుతున్నది ఊరి భవిష్యత్తు తీర్పు**
**డబ్బు కాదు చూసేది ఊరి అభివృద్ధి**
**గ్రామ అభివృద్ధి బాటలో నడువాలా వెనుకబడి పోయే పరిస్థితుల్లో ఉండాలా**
**ఓటు హక్కు ఊరిని మార్చే శక్తి లా ఉండాలి గాని దీనస్థితిలో మార్చే వ్యవస్థగా మారకూడదు వాల్మీకి మోహన్ కోవరాజు సాగర్**




**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** గ్రామీణ ప్రజాస్వామ్యంలో సర్పంచ్ ఎన్నికలు ఒక కీలకమైన మలుపు. ప్రతి ఐదేళ్లకోసారి జరిగే ఈ ఎన్నికలు, కేవలం ఓట్ల పోటీ మాత్రమే కాకుండా, గ్రామ భవిష్యత్తు రాతను నిర్ణయించే తీర్పుగా నిలుస్తాయి. ఒక గ్రామం అభివృద్ధి బాటలో నడవాలా, లేక వెనుకబడిపోయే పరిస్థితుల్లో ఉండాలా అన్నది ఈ ఎన్నికలలో ఓటరుల తీసుకునే నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది. "ఒక్క ఓటు నీ ఊరిని మార్చే శక్తి కలిగి ఉంది" అనే మాట వాస్తవం. ఎందుకంటే ప్రతి ఓటు, ప్రతి నిర్ణయం ఊరి అభివృద్ధికి మార్గదర్శకం అవుతుంది. అయితే, కొన్ని సందర్భాలలో స్వల్ప ప్రయోజనం కోసం ఓటు అమ్ముకోవడం జరుగుతుంది. అలాంటి పరిస్థితులు ఊరి భవిష్యత్తుపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతాయి. ఈ సందర్భంలో ఒక ముఖ్యమైన ప్రశ్న ప్రతి ఓటరిని వెంటాడుతోంది "నీ ఓటు అమ్ముకుంటావా..? లేక ఊరి రాత మార్చేస్తావా..?" ప్రజాస్వామ్యం అనేది కేవలం హక్కు మాత్రమే కాదు, అది బాధ్యత కూడా. అభివృద్ధి, మౌలిక వసతులు, విద్య, వైద్యం, ఉపాధి ఇవన్నీ ఒక సర్పంచ్ యొక్క దృష్టి కోణంపై ఆధారపడి ఉంటాయి. కాబట్టి ఓటు వేసే ముందు ఆలోచించాలి.

**కోవరాజు సాగర్ మరియువాల్మీకి మోహన్ మాట్లాడుతూ**

"వస్తున్నది సర్పంచ్ ఎలక్షన్స్ జరుగుతున్నది నీ ఊరి భవిష్యత్తు తీర్పు నువ్వే నిర్ణయించు భవిష్యత్తు నీ చేతుల్లోనే ఉంది" అనే సందేశం ప్రతి ఓటరికి ఒక హెచ్చరిక, ఒక స్ఫూర్తి. ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి, నిజాయితీ గల అభ్యర్థిని ఎంచుకోవడం ద్వారా మాత్రమే గ్రామం అభివృద్ధి బాటలో నడుస్తుంది. చివరికి, ఊరి రేపటిని తీర్చిదిద్దేది ఒకే ఒక్క ఓటు శక్తి.

# "దేశం కోసం ప్రాణం ఇస్తా"

**తిలక్ వర్మ భావోద్వేగం**



**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి / హైదరాబాద్:** ఆసియా కప్‌లో భారత జట్టు సాధించిన విజయం తర్వాత హైదరాబాద్‌లో ప్రెస్ మీట్ నిర్వహించిన యువ క్రికెటర్ తిలక్ వర్మ తన మనసులోని భావాలను పంచుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన దేశభక్తి, క్రీడాస్ఫూర్తి, తన భవిష్యత్తు లక్ష్యాలపై స్పష్టమైన మాటలు చెప్పాడు.

**అభిమానులకు కృతజ్ఞతలు:**
"ఈ విజయానికి నేను ఒక్కరే కారణం కాదు. నా కుటుంబం, కోచ్‌లు, జట్టు సహ చరులు, అభిమానుల ఆశీస్సులు నేను ఇక్కడ నిలబడ్డాను. ముఖ్యంగా నా తండ్రి చేసిన త్యాగం నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చింది" అని తిలక్ భావోద్వేగంతో పేర్కొన్నాడు.

**పాకిస్తాన్‌పై ఘాటైన వ్యాఖ్యలు:**
ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్తాన్‌పై భారత జట్టు గెలిచిన ఘనతపై స్పందించిన తిలక్, "పాకిస్తాన్ మా జట్టుకు ఇప్పుడు పెద్ద పోటీ కాదు. మేము కష్టపడి శ్రమిస్తున్నాం, అందుకే జట్టు బలం రోజురోజుకూ పెరుగుతోంది" అని ధైర్యంగా అన్నాడు. ఈ వ్యాఖ్యలు ప్రెస్ మీట్‌లో హాజరైన అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపాయి.

**దేశభక్తి సందేశం:**
తిలక్ వర్మ తన మాటల్లో దేశభక్తిని స్పష్టంగా తెలియజేశాడు. "నేను నా దేశం కోసం ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నా. అవసరం అయితే నా ప్రాణాన్నీ ఇస్తా. నా గెలుపు కేవలం నాకు కాదు, 140 కోట్ల భారతీయులకే చెందింది" అని అన్నారు.

**భవిష్యత్ లక్ష్యాలు:**
కేవలం ఆసియా కప్ గెలిచినందుకు తన ప్రయాణం పూర్తవలేదని తిలక్ స్పష్టం చేశాడు. "ఇది ఆరంభం మాత్రమే. నాకు ఇంకా చాలా నిరూపించుకోవాలి. టెస్ట్ క్రికెట్‌లో స్థిరపడటమే నా తదుపరి లక్ష్యం. జట్టులో దీర్ఘకాలం ఆడుతూ భారత క్రికెట్‌కు నా వంతు సహాయం చేయాలనుకుంటున్నా" అని తన ఆశయాలను పంచుకున్నాడు.

**తండ్రి, కోచ్‌ల ప్రేరణ:**
తన జీవితంలో తండ్రి, కోచ్‌ల పాత్రను తిలక్ విశేషంగా ప్రస్తావించాడు. "నేను ఈ స్థాయికి రావడంలో వారి కష్టమే ప్రధాన కారణం. నా మొదటి బాల్ ఆడినప్పటి నుంచి నన్ను ప్రోత్సహిస్తూ నన్ను ముందుకు నడిపించారు. వారి ఆశీర్వాదాలను ఎప్పటికీ మరవలేను" అని చెప్పాడు.

**యువతకు సందేశం:**
తనలాంటి కలలు కనే ప్రతి ఒక్క యువకుడు కష్టపడి శ్రమిస్తే తప్పకుండా విజయాన్ని అందుకుంటారని తిలక్ ప్రేరణాత్మకంగా పేర్కొన్నాడు. "భయం మనల్ని వెనక్కి నెడుతుంది. కానీ నమ్మకం, క్రమశిక్షణ, కృషి ఉంటే ఏ కలనైనా సాకారం చేసుకోవచ్చు" అని యువతకు స్ఫూర్తినిచ్చాడు.

## 14వ వార్డ్ అంబేద్కర్ నగర్ లో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆదిశక్తి పరాశక్తి అయిన అమ్మవారు దుర్గామాత



**సామాన్యుడి అస్త్రం జనగామ :** 14వ వార్డ్ అంబేద్కర్ నగర్ లో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆదిశక్తి పరాశక్తి అయిన అమ్మవారు దుర్గామాత ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించే భక్తులు ఉత్సవాల్లో భాగంగా జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ దంపతులు మండపం వద్ద అన్నదాన కార్యక్రమానికి 5000 రూపాయలు అందజేసినారు ఆదర్శ యూత్ వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు ముఖ్య అతిథులుగా పాల్గొన్న వార్డు తాజా మాజీ కౌన్సిలర్ స్వరూప, మాజీ కౌన్సిలర్ పాడు .నవీన్ .మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో చేరుకొని అమ్మవారిని మొక్కుకొని ధూప నైవేద్యాలు స్వీకరించినారు ఈ కార్యక్రమం శ్రీనివాస్ దేవిక దంపతులు,ఆదర్శ యూత్ బొపిచేటి శ్రీనివాస్, వెంకటేష్, బిక్షపతి, అశోక్, భానుచందర్ రెడ్డి, కిరణ్ ,సాయి కృష్ణ ,రాజు ,మహేష్, చందు, మనీ ,భాస్కర్ ,సతీష్, వెంకటేష్ ,అఖిల్ ,అనిల్ ,రాకేష్ ,కార్తీక్ ,సతీష్ ,కార్తీక్ ,భరత్ ,అనిల్ ,మధు రాజు, శ్రీకాంత్ ,శివ, వర్ధన్ ,కృష్ణ చైతన్య ,నందగోపాల్ ,సాదిక్ శివకుమార్ ,అజయ్ ,యశ్వంత్ అర్జున్ ,యూత్ వారు నిర్వహించినారు

## మఠం పంచాయతీ ప్రధాన రహదారి దయనీయ స్థితిదసరా సెలవులకుఊరికి వచ్చిన చిన్నారులు స్వయంగా శ్రమదానం



**సామాన్యుడి అస్త్రం అల్లూరి సీతారామరాజు:** మఠం పంచాయతీ (పెద్దూరు,)ప్రధాన రహదారి దయనీయ పరిస్థితికి దిగజారిపోయింది. రోడ్డు మొత్తం గుంతలతో నిండిపోవడంతో పయనికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దసరా సెలవుల సందర్భంగా ఊరికి వచ్చిన విద్యార్థులు, చిన్నారులు పరిస్థితిని చూసి వారే శ్రమదానం చేసి కొంతవరకు గుంతలను పూడ్చారు.ప్రధాన రహదారి ఇంత దారుణంగా ఉండటం పట్ల గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండుగ సీజన్‌లో ఇంటికొచ్చే విద్యార్థులే శ్రమదానం చేయాల్సిన పరిస్థితికి చేరుకోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు దీనిపై స్పందించి ప్రధాన రహదారి మరమ్మతులు చేపట్టాలని మఠం పంచాయతీ యువతతో పాటు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజల నిత్యావసర రాకపోకలకు ప్రధాన మార్గం అయిన ఈ రహదారిని తక్షణమే సరిచేయాలని కోరుతూ గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు విజ్ఞప్తులు చేయాలని గ్రామ పెద్దలు సూచిస్తున్నారు.

## మహా చండి యాగం భక్తి తరంగాల్లో ఇల్లందకుంట



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట :** శ్రీ దుర్గా దేవి మండపంలో శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా 9వ రోజు మహా చండి యాగం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన శ్రీ దుర్గా దేవిని భక్తులు దర్శించి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా పండితుల పర్యవేక్షణలో మహా చండీయాగం నిర్వహించబడింది. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, పాడి పంటలు బాగా పండాలని ఆకాంక్షలు వ్యక్తం చేశారు. యువత భక్తిమార్గంలో ప్రయాణిస్తే చెడు అలవాట్లకు దూరంగా ఉండటమే కాకుండా మానసిక ప్రశాంతత కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం ముగిసిన అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ మహా యాగంలో దుర్గాభవాని స్వాములు, స్థానిక గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గోకుల్ ప్లాట్స్‌లో గాంధీ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు





**సామాన్యుడి అస్త్రం, మాదాపూర్ :** మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీలో దసరా పర్వదినం సందర్భంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారి ఆశీర్వాదం తీసుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, గాంధీతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. అరేకపూడి గాంధీ మాట్లాడుతూ, "దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి. అమ్మవారి ఆశీస్సులతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో జీవించాలని మనసారా కోరుకుంటున్నాను" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు మరియు భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

